


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 03, జులై 2023 16 పేజీలు


- ఖమ్మంలో కదంతొక్కిన కాంగ్రెస్
- హస్తం పార్టీలో నయా జోష్
- నిర్బంధాలపై భగ్గుమన్న నేతలు
- భట్టి పాదయాత్రపై రాహుల్ ప్రశంసల వర్షం
- పంతం నెరవేర్చుకున్న పొంగులేటి

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉన్న ఖమ్మం జిల్లాలో మరోసారి కాంగ్రెస్ తన సత్తా చాటుకుంది. ఖమ్మం జనగర్జన సభ ద్వారా పూర్వ వైభవాన్ని ప్రదర్శించింది. అంచనాలకు మించి తరలివచ్చిన క్యాడర్ నడుమ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం వేదికగా ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ కన్నా ఘనంగా కాంగ్రెస్ సభ నిర్వహిస్తామన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి శపథం నెరవేరినట్లయింది. సభకు హాజరయ్యే వారి సంఖ్యను తగ్గించేలా అధికార బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించినట్లు కనిపించలేదు. కాంగ్రెస్ సభను విఫలం చేయడానికి పోలీసులు చెక్‌పోస్టుల పేరుతో కట్టడి చేస్తున్నారని నేతలు మండిపడ్డారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..









# దిక్కులు పిక్కటిల్లేలా..

# జన గర్జన





## కేసీఆర్‌పై గెలుపు ఖాయం : రాహుల్

వివరాలు మెయిన్ పేజీలో...

# దిక్కులు పిక్కటిల్లేలా జనగర్జన

(మొదటి పేజీ తరువాయి..)

పలు చోట్ల సభకు కార్యకర్తలు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మాజీ మంత్రులు రేణుకా చౌదరి, వి హనుమంతురావు తదితరులు ఆందోళన చేపట్టారు. అడ్డుగా ఏర్పాటు చేసిన భారీకేడ్లను కార్యకర్తలతో కలిసి తొలగించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియంతృత్వ పోకడలు



పోతున్న బీఆర్ఎస్ నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సభ విజయవంతం అయ్యిందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నిర్వహించిన సభ కంటే భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారని చెప్పారు.

# కథ... స్క్రీన్‌ప్లే... డైరెక్షన్... 'బాలాజీ'..!!

- 'సంజీవని'ని కాపాడేందుకే 'బాలాజీ' ప్రయత్నం.?
- బాలాజీకి అండగా మున్సిపల్, రెవెన్యూ, సంబంధిత అధికారులు
- మా శవాల మీద చిల్లర ఏరుకోండి: సంజీవని చిట్టీ బాధిత కుటుంబాలు
- కుటుంబాలు బాగుపడతాయనే ఆశతో మా తండ్రుల శ్రమ మొత్తం సంజీవనిలో పెట్టారు.. కానీ నిర్వాహకులు నిండా ముంచారు..

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:

"సినిమా మొత్తం పూర్తి అయిన తర్వాత ప్రేక్షకుల వెండితెరపైన చూసి సంతోషిస్తారు... అలా వారిని ఆనందింపజేసేందుకు వెనుక ఉండి నడిపించేంది మాత్రం కథ.. స్క్రీన్‌ప్లే... దర్శకత్వం... ఇది సినిమాకు ఎంత ముఖ్యమో... ఇక్కడ కూడా సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ భవనాన్ని రక్షించేందుకు ముందుకొచ్చాడు ఓ వ్యక్తి... అతనే బాలాజీ... సంజీవని భవనాన్ని కాపాడేందుకే ఆయన ప్రయత్నం చేస్తున్నాడని, అందుకో కోర్టు వివాదంలో ఉన్న భవనాన్ని ఎలా కొనుగోలు చేసి మరలా నిర్మాణం చేపడతాడంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. గత పదిహేను సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని భవనాన్ని సడన్‌గా ఓ వ్యక్తి తెరపైకి వచ్చి తానే కొనుగోలు చేశానని చెప్పి అధికారులకు ముడుపులు ముట్టజెప్పి భవనాన్ని మరలా నిర్మిస్తున్నాడు... ప్రస్తుతం జిల్లా కేంద్రం కావడంతో భూములకు, భవనాల ధరలకు రెక్కలొచ్చాయి. అయితే సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ అధినేత డబ్బులు మొత్తం ఎత్తుకెళ్లిపోయి చిట్టీలు వేసిన వారికి టోకరా వేసి ఇప్పుడు ఎక్కడో అజ్ఞాతంలో ఉన్నాడు. అయితే ఆ అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు, ఆ భవనం శిధిలావస్థకు చేరకుండా సదరు బాలాజీ అనే వ్యక్తి నూతనంగా నిర్మాణ పనులు చేపట్టి మంచి ధరకు విక్రయించి సదరు చిట్టీ నిర్వాహకుడు, కొత్తగా తెరపైకి వచ్చిన బాలాజీ ఇద్దరు వాటాలు పంచుకుంటారేమో..? అంటూ ప్రజలు పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- బాలాజీకి అండగా మున్సిపల్, రెవెన్యూ సంబంధిత అధికారులు.?**

అసలు సంజీవని భవనం కేసు విషయం అందరికీ తెలిసిందే. అందుకే ఆ భవనాన్ని కొనుగోలు చేయడానికి ఇన్ని సంవత్సరాలు ఎవరూ సాహసించలేదు. అయితే పదిహేనేళ్ల తర్వాత మరలా సంజీవని భవనాన్ని కొనుగోలు చేశామనని, తానే అసలు యజమాని అంటూ ఓ వ్యక్తి వచ్చి దర్జాగా జిల్లా కేంద్రంలో బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ భవనానికి సంబంధించిన పత్రాలు అన్ని తప్పుడు పత్రాలు సృష్టించి అధికారులు నోరు మెదపకుండా డబ్బులు పడేసి తన పని తాను ఎంచక్కా చేయించుకుంటున్నాడంటూ అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే సంజీవని బిల్డింగ్‌కు సంబంధించిన వివాదం కోర్టులో ఉంటే ఆ బిల్డింగ్‌ను బాలాజీకి ఎవరు విక్రయించారు... అంటే సంజీవని చిట్‌పండ్ కంపెనీ నిర్వాహకుడు నాగరాజు కుటుంబ సభ్యులా, లేదా అతని భార్యాపిల్లలా, లేదా అతనే స్వయంగా ఈ బాలాజీకి విక్రయించాడా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల కళ్లుగప్పి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తి ఎలా విక్రయించి ఉంటాడు... అసలు సదరు వ్యక్తి కొనుగోలు చేసిన పత్రాల్లో ఎవరు విక్రయించినట్లు సంతకం చేసి ఉంటారు అనే విషయాన్ని ఎందుకు బహిర్గతం చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే అధికారుల అండదండలు లేనిదే ఎవరో వ్యక్తి వచ్చి దర్జాగా నిర్మాణాలు ఎలా చేస్తాడంటూ... ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు, ప్రజల ముందు నోటీసులు ఇస్తున్నట్లు నటించి అనధికారికంగా నిర్మాణాలు చేయిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది అనుమానం కాదు నిజమేనంటూ చెప్పకనే చెప్తున్నారు. 'సంజీవని' చిట్‌పండ్ కంపెనీ ఎలా పుట్టింది... ఆ బిల్డింగ్ వెనుక ఎవరెవరు ఉన్నారు.. అసలు ఏం జరిగింది మొత్తం వివరాలను రేపటి శీర్షికలో....

**- మా శవాల మీద చిల్లర ఏరుకోండి: సంజీవని చిట్టీ బాధిత కుటుంబాలు**

సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ పేరుతో మమ్మల్ని నిలువునా ముంచారు... మీకు జీతం డబ్బులు సరిపోకపోతే మా శవాల మీద చిల్లర ఏరుకోండని అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలు బాగుపడతాయనే ఆశతో మా తండ్రుల శ్రమ మొత్తం సంజీవనిలో పెట్టారు.. కానీ నిర్వాహకులు నిండా ముంచారు.. అంటూ రోధిస్తున్నారు. మా ఉసురు వారికి ఖచ్చితంగా తగులుతుంది.. మా శాపం వారి తగలక మానదు... మమ్మల్ని మోసం చేస్తున్న అధికారులు కూడా మట్టికొట్టుకుపోతారంటూ బాధితులు శాపనార్థాలు పెడుతున్నారు. మా తండ్రులు ఇందులో చిట్టీలు వేసి వారుకాలం చేశారు... ఆ డబ్బులు మాకు వస్తాయి... ఏదో ఒక దానికి ఉపయోగపడుతుందని ఆశపడుతున్న తరుణంలో ఎవడో వచ్చి బిల్డింగ్ తనదంటూ బుకాయించి మరీ నిర్మాణం చేసుకోవడం ఏంటని, అధికారులు ఎలా అనుమతిలిస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. సంజీవని భవనం నిర్మాణ పనులు ఆగకపోతే, అసలు ఆ భవనాన్ని ఎవరైనా కొనుగోలు చేసినా తాము ఊరుకునేది లేదని, ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమంటూ బాధితులు చెప్తున్నారు.

# జనగర్జన సభకు పెద్ద ఎత్తున తరలిన పార్టీ శ్రేణులు

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో ఆదివారం తలపెట్టిన జనగర్జన సభకు ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఉత్సహంగా కదం తొక్కుతూ కదిలారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు దుంపల భద్రకాళి,కొర్ని సీతారాములు, బొల్లం నాగయ్యలు, దుంపల నాగులు ఆధ్వర్యంలో జన గర్జన సభకు పార్టీ శ్రేణులను తరలించేందుకు వివిధ వాహనాలను



ఏర్పాటు చేశారు. తొలుత గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని పార్టీ శ్రేణులను వివిధ వాహనాలలో తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాన్ను ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలతో విసుకుచెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి సిద్ధం అయ్యారన్నారు. జనగర్జనకు సభకు వెళ్లిన వారిలో బొబ్బాల ఉపేందర్, బొబ్బాల సైదులు, దాసరి నాగరాజు, బొబ్బాల వెంకటరావు, యువకులు, మహిళలు ఉన్నారు.

# నేడు దమ్మక్క సేవా యాత్ర

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గిరిజన సేవా యాత్ర (పోకల దమ్మక్క సేవా యాత్ర)ను నేడు (సోమవారం) ప్రారంభమవుతున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని పోకల దమ్మక్క సేవా యాత్ర నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా గిరిజన గ్రామాలలో ఈ యాత్రపై దేవస్థాన అధికారులతో విస్తృతంగా ప్రచారం చేయించి వారిని శ్రీస్వామి కళ్యాణానికి రావాల్సిందిగా ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా కళ్యాణానికి విచ్చేసిన గిరిజనులతో వారి నృత్యాల నడుమ ఉదయన్నే 7 గంటలకు నగర ప్రదక్షణ చేసి శ్రీస్వామి వారికి చేరుకుని కళ్యాణంలో పాల్గొంటారని తెలిపారు. వచ్చిన గిరిజన భక్తులందరికి అన్నప్రసాదం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గిరిజనులు తీసుకువచ్చిన ఫల, పుష్పాలను రాములవారికి సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా వచ్చిన గిరిజనులను తిరిగి వారిని వారి స్వగ్రామాలకు పంపించే విధంగా కూడా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

# పట్టాల పంపిణీతో కేసీఆర్‌కి పాలాభిషేకం చేసిన రైతులు



ఆళ్లపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదివాసీ గిరిజనకు పట్టాల పంపిణీ ఎట్టకేలకు దరి చేరిందని, రైతులు పట్టాలు రావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో నడిమిగూడెం గ్రామపంచాయతీలో లోద్దిగూడెం గ్రామంలో ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు జెడ్పిటిసి హనుమంతు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పట్టాలు వచ్చినటువంటి రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్, రేగా కాంతారావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని గత 50 సంవత్సరాల పరిపాలనలో గతంలో పని చేసిన ప్రభుత్వాలు ప్రజలకు ఎటువంటి పథకాలు గాని అభివృద్ధి పథకంగా జరగలేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మండలాలలోనూ గ్రామాలలో అభివృద్ధి ముందుకెళ్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమరం నరసింహారావు, మర్కోడు సర్పంచ్ కొమరం శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరప్రదాత షిర్డిసాయి బాబా మందిరంలో 150 మంది దంపతులతో శ్రీసాయి సత్యవత్రం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



గాంధీచౌక్ శ్రీవర ప్రదాత షిర్డిసాయి బాబా మందిరంలో ఆదివారం గణపతి పూజ, మంటప ఆరాధన, సాయి నాధునికి గోధుమలతో అభిషేకం, సుమారు 150 మంది దపంతులతో శ్రీ సాయి సత్యవ్రతంను నిర్వహించారు. సాయినాధుని భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ దృశ్యాన్ని తిలకించారు. సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా బాబా వారికి పంచామృతములు, నదీజలాలతో, పండ్ల రసాలతో అభిషేకం, తదుపరి అలంకరణ, విశేషార్చన, దర్శనం, ధ్యారతి, ధ్యాగాన తంబుర పిప్పళ్ళ ప్రసాదరావు, భీమవరం వారిచే ఆధ్యాత్మిక సంకీర్తనలు, అన్నప్రసాద వితరణ ప్రారంభం. అనంతరం లడ్డు, స్వామి వారికి అలంకరించిన నోట్ల కిరీటం, నోట్ల దండలు వేలం పాట ఉంటుందని అన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావులు కోరారు. సాయినాధుని దర్శించుకోవడానికి వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు వస్తారని పేర్కొన్నారు.

## జేకే ఓసీలో నా భద్రత-నా బాధ్యతపై అవగాహన



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నా భద్రత–నా బాద్యత అనే కార్యమ్రాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనవాసు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల భద్రతపై అవగాహన పెంచుతుందని, ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం సూర్తితో ఎస్ఎంపీని అమలు పరుస్తూ 2023 సంవత్సరాన్ని ప్రాణాంతక ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దుదామని, ఉద్యోగుల పని స్థలములలో భద్రతకు అత్యంత ప్రాదాన్యతం ఇస్తూ సంస్థ తీర్చిదిదదడం సింగరేణీయుల గమ్యమని తెలిపారు. నా భద్రత, నా కుటుంబ భద్రత అనే నినాదంతో ఉద్యోగులు పని స్థలాలలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని గతంతో పోల్చుకుంటే సింగరేణిలో ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దడం కొరకు ప్రతి ఉద్యోగి తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పీవో బొల్లం వెంకటేశ్వర్లు, రక్షణాధికారి శివప్రసాద్, ఇంజనీర్ చిన్నయ్య, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నూతన వేతనాలు : జీఎం

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

సింగరేణిలో 11వ వేతన ఒప్పందం ప్రకారం నూతన వేతనాలు ఈనెల నుంచి ఇవ్వడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగా నూతన వేతనాల చెల్లింపులను పరిశీలించడం జరిగిందని, బేసిక్ ప్రకారం గరిష్టంగా రూ.1,34,278 నుంచి కనిష్టంగా రూ.39,069 ఉందని తెలిపారు. ఇందులో స్పెషల్ అలవెన్స్, వాషింగ్ అలవెన్స్, ట్రాన్పోర్ట్ సబ్సిడీ, నైట్ షిఫ్‌ట అలవెన్స్, కన్వేయన్స్ రియంబర్స్‌మెంట్, నర్సింగ్ అలవెన్స్, ఇంటి అద్దె మొదలగునవి ఉంటాయని తెలిపారు. వాటి ప్రకారం చెల్లింపులు చేస్తారని జీఎం వివరించారు.

## గ్రంథాలయ క్షేత్ర స్థాయి పర్యటన



<u>మునగాల, జూలై 2 ప్రభాతవార్త</u>

మండల కేంద్రానికి చెందిన సాయి గాయత్రి విద్యాలయ విద్యార్థులు తమ సృజనాత్మక శక్తిని సామాజిక పరిశీలనలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని గ్రంధాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు ఆసక్తితో గ్రంధాలయ అధికారిని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృతి చేసుకున్నారు. గ్రంధాలయం ఎప్పుడు ప్రారంభించబడింది, సభ్యత్వం కొరకు చేయాల్సిన పనులు తదితర అంశాల గురించి గ్రంధాలయ అధికారిణి విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి విద్యార్థులను సంతృప్తి పరిచారు. రాబోయే భవిష్యత్ కాలంలో తాము కూడా గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలను సంపాదించి ఈ గ్రంధాలయానికి ఉన్న పేరు ప్రఖ్యాతలను మరింత ఇనుమడింపజేస్తామని చెప్పడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 5, 6, 7వ తరగతి విద్యార్థులు, పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రేస్ జోష్

### - "జనగర్జన సభకు" తరలిన నాయకులు, కార్యకర్తలు



<u>అన్నపురెడ్డిపల్లి, జూలై 02, ప్రభాతవార్త</u>

"జనగర్జన సభకు" మండలం నుండి సుమారు 150 వాహనాలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతరలి వెళ్ళారు. దీంతో మండలంలో కాంగ్రేస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆయనతో పయనించేందుకు మండలం నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్ళారు.పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు సామాన్య కార్యకర్తలు సైతం ఇందులో ఉన్నారు. కాంగ్రేస్ పార్టీకి వస్తున్నఆదరణ చూసి మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రేస్ విజయం తధ్యమని అన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



<u>కామేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:</u>

అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని జడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాధరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులు,వితంతువులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రాక సందర్భంగా ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జన గర్జనకు కామేపల్లి మండలం నుండి కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల బాధ్యులు భారీగా తరలివెళ్లారు.తొలుత పార్టీ జెండాలు,బ్యానర్లు చేతపట్టిపెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అట్టి ర్యాలీని వారు కొత్తలింగాల వద్ద లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు,సర్పంచ్ కిన్నెర నాగయ్య,నాయకులు చల్ల మల్లయ్య,జన్నారపు లింగయ్య, చామంతుల విశ్వనాథం,నల్లమోతు వెంకటనర్సయ్య,భూక్యా శ్రీరాములు,మాలోత్ ప్రేమ్‌కుమార్,ఆలోత్ మోహన్,బి.లక్ష్మణ్,మధ్యాహ్నపు రమేష్,బోడా రాజేష్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పోడుపట్టాలతో ఎన్నోయేళ్ళ రైతులకల సాకారం : బిఆర్‌యస్ 4న పోడుపట్టాల పంపిణీ



<u>గుండాల, జులై 2 ప్రభాతవార్త :</u>

ఏజెన్సీ ప్రాంతంలో పోడుభూములు సాగుచేసుకుంటున్న గిరిజన రైతులు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న పట్టాలు ఈ నెల 4న పంపిణీ చేయనుడటంతో రైతులకల సకారం కానుందని బిఆర్‌యస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. రాష్ట్రంలో పోడుభూములకు పట్టాలు ఇస్తున్న శుభసందర్బంగా మండలంలోని రైతువేదికలో ఆదివారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేఖం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 4823 రైతులకుగాను 17926 ఎకరాల పోడుభూములకు ఈ నెల 4న బిఆర్‌యస్ జిల్లా అద్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చేతులమీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. పోడుభూములకు పట్టాలు ఇవ్వడమే గాకుండా ఈ సీజన్ నుండే రైతుబంధును ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పోడుభూముల్లో ఫారెస్ట్ అధికార్ల దాడులకు రైతులు పడ్డ ఇబ్బందులు అనేకమని పోడుభూములకు ఇక శాశ్వత పరిష్కారం చూపి ప్రభుత్వం అండగా ఉడటం హర్షించతగ్గ విషయమన్నారు. పోడుభూమి పట్టాలపంపిణీ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి రాము, గొగ్గెల రాంబాబు, గొగ్గెల లక్ష్మినారాయణ, కె నాగేశ్వరావు, పోలెబోయిన వెంకటనర్సు, తాటి కృష్ణ, బొమ్మెర్ల సతీష్, నర్సింగరావు, సుధాకర్, జాడి ప్రభాకర్, చాట్ల సూర్యనారాయణ, జోగ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



<u>కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త</u>

మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ. 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కమీషనర్ మహేశ్వర్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో వార్డును దశల వారీగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, కార్యదర్శి మార్కపూడి రామకృష్ణ, కాపుగల్లు పిఎసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, రామినేని సత్యనారాయణ, దేవరం శ్రీనివాసరెడ్డి, మేళ్లచెరువు రామకృష్ణ, కిషోర్‌కుమార్, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## దొంగ సంతకాలతో భూమిని కాజేశారు

<u>అనంతగిరి, జూలై 2 ప్రభాతవార్త</u>

వీలునామా ప్రకారం నాకు చెందాల్సిన భూమిని నాకు కాకుండా దొంగ సంతకాలతో ఫోర్జరీ చేసి భూమిని కాజేశారని మండల కేంద్రానికి చెందిన ఆవుల మహేష్ ఆరోపించారు. ఈ విషయమై ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మా అమ్మమ్మ జగ్గాని మల్లమ్మ ఆలనా పాలనా చూస్తూ ఉండడంతో ఆమె తన పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 1446/3లో గల 25 కుంటల భూమిని తన తదనంతరం తన మరువడైన నాకు భూమి చెందుతుందని రిజిస్టర్ వీలునామాలో ఆమె స్పష్టంగా రాశారని తెలిపారు. ఆమె ఫిబ్రవరి నెలలో మృతి చెందడంతో ఆమె కొడుకు పిల్లలు జగ్గాని వెంకన్న, జగ్గాని రామారావు, పద్మలు గ్రామ రెవిన్యూ అధికారి సైదాజానీతో పాటు తమ సామాజిక వర్గానికి చెందిన రేషన్ డీలర్ అంతయ్యలు కలిసి దొంగ సంతకాలు ఫోర్జరీ చేసి వారి ముగ్గురి పేరు మీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. మా అమ్మమ్మకు కూతుర్లు ఉన్నా వారి సంతకాలను వారికి తెలియ జేకుండానే ఫోర్జరీ చేశారని వాపోయారు. రిజిస్టర్ వీలునామాలో స్పష్టంగా భూమి నాకే చెందుతుందని రాసినప్పటికీ భూమిని నాకు కాకుండా దొంగ సంతకాలతో వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేపించుకున్న విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కోర్టులో కూడా న్యాయం చేయాలంటూ పిటిషన్ వేసానని తెలిపారు.

**DHANVANTHARI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI New Delhi & Affiliated to JNTUH, Hyderabad) Sujathanagar, Kothagudem, Bhadradri Kothagudem Dist-507120 Phone No. 08744-257389 Cell: 998558516,9848098486
**STAFF REQUIREMENT**
**dips.eu.jntu@gmail.com**

**Principal** :- **Qualification as per PCI/AICTE norms.**
**Teaching Staff:**- Professor/Associate Professor/Asst. Professor in Pharmaceutics/Pharmaceutical Chemistry/Pharmacology/ Pharmacognosy/ Pharmaceutical Analysis/Pharm.D (Qualification as per PCI norms)

Candidates send CV/Resume to our mail ID or submit CV with attested copies of academic, experience certificates and 2 recent passport size photos in our office on or before 05-07-2023
***Short listed candidates will be called for interviews**
**Sd/Secretary & Correspondent**




## జనగర్జన తరలివెళ్ళిన పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా జనగర్జనకు దుమ్ముగూడెం మండలం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి వర్గీయులు, అభిమానులు ఆదివారం భారీగా ఖమ్మం తరలివెళ్ళారు. దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మతో పాటు పొంగులేటి వర్గంలో చేరిన పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ జనగర్జన సభకు వివిధ వాహనాల్లో తరలివెళ్ళారు. అలాగే సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా జరుగుతున్న జనగర్జన సభకు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఖమ్మం తరలివెళ్ళాయి.

## నేడు గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గురుపౌర్ణమిని పురస్కరించుకుని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో బాబా వారికి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వీటీవీ రమణారావు ఆధ్వర్యంలో 13వ గురుపౌర్ణమి మహోత్సవాలు జరగనున్నాయి. సోమవారం ఉదయం 5.30 గంటలకు బాబా వారికి మెలుకొలుపు, కాగడ హారతి, 7 గంటలకు 108 కళశాలతో అభిషేకములు, పంచామృతాభిషేకము, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. 8.30 గంటలకు బాబా వారిని నూతన వస్త్రాలతో అలంకరించి అష్టోత్తర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, మద్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 9 గంటలకు శేజ్ హారతి, మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకుని బాబా వారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.



## పోడు పోరాటం ఫలించింది సీపీఐ ద్వారానే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ ఆధ్వర్యంలో చేసిన అనేక పోరాటాల వల్ల పోడు భూములకు పట్టాలు లభించాయని, ఆర్లగూడెం మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ అన్నారు. సీపీఐ పార్టీ ఆర్లగూడెం సమావేశం పాయం రాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కొర్సా రమేష్ మాట్లాడుతూ .. సీపీఐ పార్టీ పోరాటం ఫలితంగానే ఆర్లగూడెం, కమలాపురం, తదితర చుట్టుపక్కల గ్రామాలకు పోడు భూములకు పట్టాలు వచ్చాయని, కొన్ని సంవత్సరాల క్రితం గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములు లాక్కోవడానికి ఫారెస్టు అధికారులు భారీ యంత్రాలను, ప్రొక్కిలేన్‌లను పెట్టి కందకాలు త్రవ్వారని, కేసులకు భయ పడకుండా యంత్రాలను అడ్డుకున్న చరిత్ర మండల నాయకత్వానిదని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్, ప్రభుత్వ విఫ్‌రేగా చిత్రపటాలకు పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు మంజూరు చేసినందుకు ఆదివారం ఉదయం ఇరవెండి గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఫోటోలకు ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, ఇరవెండి సర్పంచ్ కోర్స లక్ష్మి, ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, ఇరవెండి గ్రామస్థులు పాలాభిషేకం చేశారు.

## జన గర్జనకు భారీగా తరలి వెళ్ళిన పొంగులేటి పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఖమ్మంలో ఆదివారం జరిగిన సభకు మండల వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ప్రైవేటు వాహనాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలు దేరారు. కొన్ని చోట్ల వాహనాలను పోలీసులు చెక్‌పోస్టు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన సభకు వెళ్లి తీరుతామని మండల నాయకులు పేర్కొన్నారు.

## మీ కోసం మేమున్నాం సమితి ఆధ్వంలో 85వ వారానికి చేరిన అన్నదాన కార్యక్రమం

చర్ల ప్రభాతవార్త:

మీకోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 85వ వారం కార్యక్రమంలో భాగంగా పితాని ప్రవల్య జన్మదినోత్సవం సందర్భంగా భర్త పితాని మనోజ్, తల్లిదండ్రులు గుత్తుల శ్రీనివాసరావు, జానకిల రూ.4,500 వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. మన ఇంట్లోని కార్యాలను ఈ విధంగా పేదవారితో పంచుకుంటే, వారికి ఎంతో మేలు చేసిన వారమవుతామని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, దొడ్డి సూరిబాబు, రమణారావు, రంగు వెంకట్, మర్ల ప్రసాద్ మాష్టారు, సాయి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి**

చర్ల ప్రభాతవార్త:



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తొమ్మిది ఏండ్లు పాలన పూర్తి అయిన సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి చేరవేసేందుకు చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ఆదివారం చర్ల మండలంలో చర్ల టౌన్, సీ కత్తిగూడెం, జీపీ పల్లి, మొగుళ్ల పల్లి, కొత్తపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలియజేస్తుంటే మంచి స్పందన వస్తుందని, అధికార ప్రభుత్వ మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దానికోసం కార్యకర్తలందరూ సీనియర్ నాయకులు సలహాలతో, సమన్వయంతో కలసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్, అల్పకాలిక విస్తారిక్ చిక్కం మోహిని, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, ఎడవల్లి శేషగిరిరావు, కార్యదర్శి ఆలెం సమ్మయ్య, కొండేటి చంద్రశేఖర్, పాయల లక్ష్మి, ముత్యాల తాతాజీ, చిడెం జగన్, రాచకొండ అనిల్‌కుమార్, పగడాల శ్రీధర్, గుమ్మల వేణు, మునిగెల రమణయ్య, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**-సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ ప్రాంతంలోకి వర్తింపజేయాలి**

చర్ల ప్రభాతవార్త:



సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని సీతారామ ప్రాజెక్టు డిజైన్‌ను మార్చకుండా ఏజెన్సీ ప్రాంతంలోని వ్యవసాయ రంగానికి వర్తింపజేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వైఎస్‌రెడ్డి, ముసలి సతీష్‌లు అన్నారు. తాతల ముత్తాతల నుండి గిరిజనులు గిరిజన ఇతరులు పోడు భూములు కొట్టుకొని సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. పోడు భూముల అడ్డం పెట్టుకొని నేడు తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇక్కడ కూర్చుని పోడు భూములకు పట్టాలు పంచుతానని చెప్పి సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఏజెన్సీ రైతుల కాలు కడిగిస్తానని చెప్పి ప్రభుతనం నేడు 2005 తర్వాత కొట్టుకున్న వారికి ఎవరికీ తోడు భూములకి పట్టాలు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, నాయకులు సత్యనారాయణ, రవణమ్మ, సీత రామయ్య, సమ్మక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఇలా వేస్తే అలా పాడవుతున్నాయి...!!!

- నాసిరకంగా సీసీ రోడ్డు పనులు
- నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్న కాంట్రాక్టర్లు
- కుభీర్ మండల కేంద్రంలోని పలు కాలనీలలో కంకరతేలి వెక్కిరిస్తున్న సీసీ రోడ్డు
- పర్సంటేజీ మత్తులలో సంబంధిత అధికారులు

కుభీర్, ప్రభాతవార్త :







గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మంజూరైన నిధులతో కొందరు నాసిరకంగా పనులు చేస్తూ నిధులు కాజేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందు కు నిదర్శనం కుభీర్ మండల కేంద్రంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన నిధులతో పలు కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. పనులు నాణ్యత లోపంతో చేయడంతో రోడ్డు వేసిన వారం రోజులకే కంకరతేలి అధ్వానంగా తయారయ్యై రోడ్డు వేసినప్పటి నుంచి క్యూరింగ్ చేయకపో వడంతో కంకరతేలి నడవడానికి వీలు లేకుండా మారాయి. సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో పనులుచసి జేబులు నింపు కుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. సంబం ధిత కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా అధికారులు పనులవైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పర్సంటేజీల కోసమే అధికారులు పనిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలు కాలనీలో సీసీ రోడ్డులో పనులు చూసే కాలనీవాసులు నవ్వుకుంటున్నారు. ఇలా వేస్తే అలా పాడవుతున్నాయని సీసీ రోడ్డును చూసి ప్రతీ ఒక్కరూ చర్చించుకుంటున్నారు. ఇప్పట ికైనా సంబంధిత అధికారులు పర్సంటేజీల మత్తు నుంచి బయటపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు దుర్విని యోగం కాకుండా చూడఆలని స్థానికులు కోరుతున్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమావేశం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ మండల స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశ్వర్లు పాల్గొని సీనియర్ సిటిజన్స్ సమస్యలు, చట్టముల గురించి వివరంగా చెప్పారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు రాపోలు రామచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, బీర్రు సుదర్శన్, అంజయ్య, దామోదర్, గోవర్ధన్ రెడ్డి, బంగారు రెడ్డి పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో పర్యటించిన శర్మన్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఆదివారం రోజు పర్యటనలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ మండలం సింగాపూర్ గ్రామపంచాయతీలోని గోండుగూడెం గ్రామంలో పెద్దలతో సమావేశమై వారి సమస్యలను రిటైర్డ్ కలెక్టర్ శర్మన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. అలాగే వారితో సమావేశమై మాట్లాడుతూ భవిష్యత్తులో వారి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, ఒక అవకాశం ఇస్తే వారికి అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది.

## ఘనంగా మహాలక్ష్మి బోనాల పండుగ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో గల బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం రోజు కుమ్మరులు అషాడమాస తొలి బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మహాలక్ష్మి అమ్మవారికి బోనాలను తలపై పెట్టుకుని భాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆషాడమాసంలో అమ్మవారికి తొలి బోనాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. బోనాలు సమర్పించిన అనంతరం వారు స హపంక్తి భోజనాలు చేశారు.

## జనగర్జనకు కదంతొక్కిన కాంగ్రేస్ శ్రేణులు

నెల్లికుదురు, జూలై 2, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ ఖమ్మంలో తలపెట్టిన జనగర్జన సభకు మండలంలోని వివిద గ్రామాల నుండి అగ్రశ్రేణి నాయకులు, నాయకులు,కార్యకర్తలు పలువురు ఉత్సహాంగా కదంతొక్కుతూ నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి వేర్వేరు వాహానాల్లోను,అదే విదంగా మండ లంలోని మండలం నలు మూలల నుండి వేలాధిమంది తరలివేళ్ళారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎదెల్ల యాదవరెడ్డి,ఇట్టి దేవేందర్‌రెడ్డి, కుమ్మరికుంట్ల మౌనేందర్,తూళ్ళ ప్రణయ్,గొల్లపెల్లి ప్రభాకర్, సలుగు పూర్ణచందర్,వరిపెల్లి పూర్ణచందర్, ఎడ్ల ఆగారెడ్డి,ఆకుల నాగయ్య,కోల యాకయ్య,శేరు వెంకటమల్లు,పయ్యావుల బిక్షం,గుగులోతు బాలాజీ నాయక్, మల్లయ్య,డొనికెన బిక్షపతి, శ్రీశైలం,జాగిరి యాకసాయిలు, ఎల్లారెడ్డి,గుగులోతు బాస్కర్, కిషన్‌నాయక్ లతోపాటు పలువురు ఉన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

కడెం, ప్రభాతవార్త :



మండలంలోని నర్సాపూర్ గ్రామం నుంచి లింగాపూర్ గ్రామం వరకు రెండుకోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఇంకా కొన్ని గ్రామాలకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ గిరిజనులకు ప్రత్యేక అభివృద్ధి పంథాలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రఫిక్, రైతు సమితి మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మెన్ సతీష్, సర్పంచ్ బాదురావు, నాయకులు ఆకుల లచ్చన్న, శివయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

సంగెం, జూన్ 2, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి అపన్నహాస్తంగా మారిందని పర్కాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కితాబిచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని సంగెం, గీసుకొండ,ఖిలా వరంగల్‌కు మండలాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం కోసం 25మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి నుండి రూ.11లక్షల 16వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార వైద్య సహాయం అందించి ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక నిదులను కేటాయిస్తూ వారి జీవన మనుగడకోసం పెద్దపీఠ వేశరన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల జడ్పిటీసి గూడ సుదర్శన్ రెడ్డి,గీసుకొండ జడ్పిటీసి పోలీస్ ధర్మరావు, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మెన్ చింత సదానందం,సంగెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మాజీ ఎంపిపిలు చొల్లేటి వీరాచారి,కె సదానందం, మండల బిఆర్ఎస్ నాయకులు బి రమేష్, బుట్టి కుమారస్వామి, గీసుకొండ మండల నాయకులు రడము భారతి,అయా మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీపార్టీ ఇంచార్జి కన్వీనర్‌గా సయ్యద్ హైదర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జి కన్వీనర్‌గా సయ్యద్ హైదర్‌ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కన్వీనర్‌గా స్థానిక నిర్మల్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంచార్జి కన్వీనర్ డా.దిద్ది సుధాకర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నందుకు గాను అతని సేవలను గుర్తించిన అధిష్టానం సయ్యద్ హైదర్‌ని నిర్మల్ జిల్లా ఇంచార్జి కన్వీనర్‌గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యతను వమ్ముచేయకుండా నిస్వార్థంగా పార్టీ అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తానని ఆయన అన్నారు. నాకు ఈ బాధ్యతలు అప్పగించడానికి సహకరించినటువంటి అందరికి ప్రత్యేకంగా ఎడివి సుభాష్ రాథోడ్, ఆదిలాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, బుర్ర రాముగౌడ్, రాష్ట్ర కోర్ కమిటి సభ్యులకు ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## కిషన్ నాయక్‌ను పరామర్శించిన పైడిపల్లి రవీంధర్‌రావు

కడెం, ప్రభాతవార్త :



గత వారం రోజుల క్రితం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో ఇటీవలే అనారోగ్యంపాలై గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి భుక్యా కిషన్ నాయక్ ఎపిపిఎస్‌సి మాజీ చైర్మెన్ పైడిపల్లి రవీంధర్‌రావు, ఎంపిపి అలెగ్జాండర్, కడెం గంగారాం, మాజీ ఎంపిటిసి ఖానాపూర్, నాయకులు సుధాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, దిల్దార్ నగర్‌లో పరామర్శించారు. ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.




# మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా నిమ్మకాయల సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు సాంబశివరావు ఎన్నికను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కంచర్ల చంద్రశేఖర్, ఎంపీపీ భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, ఎంపి రజాక్, కాసుల వెంకట్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, మూర్తి, సర్పంచ్‌లు తాటి పద్మ, బలరాం, కోరం చంద్రశేఖర్, ప్రశాంత్, మంగ, లలిత, లగడపాటి రమేష్‌చంద్, మాచర్ల వెంకన్న పాల్గొన్నారు.



## జేవీఆర్‌వోసీ ఉద్యోగులను అభినందించిన వెంకట్రావ్

కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:



గత ఆర్థిక సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలకు నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తిలో భాగంగా కొత్తగూడెం ఏరియాను ముందు వరుసలో నిలిపిన ఉద్యోగస్తులను అభినందిస్తూ 133 సంవత్సరాల చరిత్రలో కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ మైన్‌కు నిర్దేశించినటువంటి టార్గెట్‌ను ఉద్యోగస్తులు అకుంఠిత దీక్షతో 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సందర్భాన్ని తెలియజేస్తూ ఉద్యోగులకు ప్రోత్సహిస్తూ ప్రోత్సాహక బహుమతులు ఇప్పించాలని ఏరియాఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు.

## మండలంలో మహాజన్ సంపర్క్ అభియాన్

- పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు

లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ చేపట్టినటువంటి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అశోక్‌నగర్ కాలనీ పంచాయతీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. గత తొమ్మిదేళ్లుగా ప్రధానమంత్రి చేపడుతున్న అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కరోనాతో బాధపడుతున్న భారతీయులందరికీ కూడా మోడీ నాయకత్వంలో ఉచితంగా టీకాలు వేయడం జరిగిందని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉచితంగా ఆరు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగానే సరఫరా చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్, నాగేశ్వరరావు, తిమ్మిరి నరేంద్రబాబు, సమ్మక్క, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి ఆలయానికి నీటితొట్టి వితరణ

లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:



కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని బంగ్లోస్ ఎదురుగా పోచమ్మ దేవాలయంలో నీటితొట్టి వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుంచి కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తునానమని, ఎవరైనా నిరుపేదలు వచ్చి సహాయం కోసం వస్తే చాతనైనంత సాయం చేయడానికి తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో పల్లా రాజనర్సు, విశాంక్, ఆధ్యశ్రీ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న జీవన్‌లాల్

పాల్వంచ, జూలై 2 - ప్రభాతవార్త:



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ఆలయ గర్భగుడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హర్ష టౌన్‌షిప్ నవభారత్‌లో ఉన్న టీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ నూతన గృహాన్ని సందర్శించారు. తన ఇంట్లో ఆతిథ్యమిచ్చారు.

## ఒడ్డుగూడెం పంచాయతీలో పోడు పట్టాలు పంపిణీ

కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:



మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని పోడు పట్టాల రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. 60 ఏళ్ల ఘనతను టీఆర్‌ఎస్ ప్రభుత్వ పోడు రైతుల కలను ఈరోజుకు నెరవేరిందని అన్నారు. ఈ సహకారం ఎమ్మెల్యే ద్వారానే సాధ్యపడిందని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భాను రమేష్, భూక్యా నాగరాజు, పూనెం లింగమ్మ, బింగి వెంకన్న, ధాన్యం ప్రమోద్, బండారు వెంకన్న, వార్డు మెంబర్ సభ్యులు పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల, జూలై 2, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ తెలంగాణ జనగర్జన సభకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఓబీసి మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహన శ్రేణిని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రస్తుతం ప్రజల దృష్టి కాంగ్రెస్ వైపు ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి బంగపాటు తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు.

## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :

ఈనెల 8వ తేదీన వరంగల్ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించు బహిరంగ సభకు స్థల పరిశీలన కోసం కళాశాలకు వచ్చిన కేంద్ర పర్యటన శాఖమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు కేంద్ర మంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సందర్శకుల పుస్తకంలో కళాశాలపై తన అభిప్రాయాన్ని రాసి సంతకం పెట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య కళాశాల యొక్క చారిత్రక ఉన్నతిని తెలియచేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఎంతో చారిత్రక పేరు ఉందని, వందసంవత్సరాలు చరిత్ర కలిగిన కళాశాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల పేరు తెలియని వారు ఉండరన్నారు. కళాశాలకు వచ్చిన వారిలో బీజేపీ హన్మకొండ అధ్యక్షురాలు రావుపద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ప్రేమేందర్‌రెడ్డి, ఏనుగుల రాకేష్‌రెడ్డి తదితరులు వచ్చిన వారిలో ఉన్నారు.

## ఘనంగా ఆచార్య కొక్కొండ విజయబాబుకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :

కేయూ చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ కొక్కొండ విజయబాబు పదవీ విరమణ సందర్భంగా స్కాలర్లు ఘనంగా సన్మానించారు. డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ఆచార్య పాపిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రొఫెసర్ వియబాబు వద్ద దాదాపు 24మంది పీహెచ్‌డీ చేయడం జరిగిందని, వారు ఇప్పుడు వివిధ కళాశాలల్లో యూనివర్సిటీలలో అధ్యాపకులుగా టీవర్లుగా కొనసాగుతున్నారన్నారు. విజయబాబు కృషి సహకారంతో ఎంతో ఉందని కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య దానందం, ఆచార్యమనోహర్, ఆచార్యసురేష్‌లాల్, శంషుద్దీన్, పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ దాతలు.. డాక్టర్లు - ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :

ప్రాణ దాతలు.. డాక్టర్లు - ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు అని వాసవిక్లబ్ రీజియన్ 4చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వాసవిక్లబ్ క్వీన్ వనిత హన్మకొండ అధ్యక్షులు తాటికొండ కృష్ణవేణి అధ్యక్షతన కాకతీయ కాలనీ, శ్రీసీతారామంజనేయ స్వామి దేవస్థానం హన్మకొండలో నిర్వహించిన డాక్టర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్‌డేలో ముఖ్య అతిథిగా విచ్చేసి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గన్ను కృష్ణమూర్తి, ప్రముఖ సర్జన్ డాక్టర్ వి.నరేష్‌కుమార్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఆర్‌మౌనికను శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. సన్మాన గ్రహీతలు క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందించారు. రీజియన్ ప్రథమ మహిళా శైలజ వల్లాల, క్లబ్ కార్యదర్శిని గట్టు ధనలక్ష్మీ, కోశాధికారి జిడిగం అర్చన, క్లబ్ సభ్యులు నాగరాణి, సౌజన్య, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 2 - ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీనలంద జూనియర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా కొలుస్తారని, అలాంటి దేవుళ్లను మనం ఎంతగానో గౌరవించుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్లను లయన్స్ క్లబ్ సంస్థలు ప్రత్యేక వేడుకగా నిర్వహిస్తూ డాక్టర్లను సత్కరించడం గొప్పగా ఆనందించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభించిన కాలంలో డాక్టర్లను తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తాము చనిపోతూ ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. అలాంటి డాక్టర్లను ఎప్పటికీ మనం గౌరవిస్తూ అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో




మొరిశెట్టి మోహన్‌రావు, వివేకవర్ధని విద్యాసంస్థల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి, డాక్టర్లు నాగరాజు, బాబురావు, అయ్యప్ప రాజశేఖర్, పుష్పలత, షేక్ దస్తగిరి, పల్లపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, మన్నెం జవహర్‌రెడ్డి, లగడపాటి రమేష్‌చంద్, చెరుకు శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి మూడ్ జయరాం నాయక్, అశోక్ చౌహాన్‌లు పాల్గొన్నారు.




## శాంతారావుకు ఘన నివాళి

చుంచుపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకుడు సువర్ణ శాంతారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యూనియన్ కోసం అహర్నిశలు శ్రమించారని, నేటితరం యువ రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి రాంచందర్, రంజిత్, కార్తీక్, దుర్గాప్రసాద్, కొమరెల్లి అనీల్, నాగరాజు, నారాయణ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలిన ఒడ్డుగూడెం ప్రజలు

ఇల్లెందు రూరల్, జూలై 2 - ప్రభాతవార్త:



మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో జై కాంగ్రెస్ నినాదంతో ఖమ్మం జన గర్జన బహిరంగ సభకు సర్పంచ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. నెహ్రూ నగర్, ఒడ్డుగూడెం, చెన్నంగులు గడ్డ పలు గ్రామాల నుంచి భారీగా కాంగ్రెస్ బహిరంగ సభను బయల్దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలోత్ ధన్‌సింగ్, ధనసరి సమ్మయ్య, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి: సాబీర్‌పాషా

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:




గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఈ నెల 6వ తేదీన జరగనుందని, జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. కేసీఆర్ బడుగు జీవులపై వివక్ష విడనాడాలని ఏఐటీయూసీ కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శేషగిరి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు అమర్ అధ్యక్షతన సమావేశ మందిరంలో వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రం చేస్తూ రెక్కలు ముక్కలు చేస్తూ ఆకిద్దన్ని సైతం అన్నం తినే చేత్తో ఎత్తి పరివేస్తున్న కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయడం దురదృష్టకరం అన్నారు. వాసిరెడ్డి మురళి, యూసుఫ్, సురేష్, కిషోర్, మంజుల, సారయ్య, సున్నం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆషాఢశుద్ధ పూర్ణిమ

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త: ఆషాఢ శుద్ధ పూర్ణిమ - గురు పూర్ణిమ సందర్భంగా సోమవారం సాయంత్రం 6.30 గంటలకు విశ్వహిందూ పరిషత్ కొత్తగూడెం శాఖ వారి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించబడుతుందని అధ్యక్షుడు వందనపు శ్రీధర్ తెలిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మంటపం, మేదరబస్తీలో ఈ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త: సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేయాలని చెప్పారు. ఉదయం10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు బీఎస్పీకే ఉంది

**- గూడెంలో బీఎస్పీ గెలుపు ఖాయం**

**- బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:



తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మున్సిపాలిటీలో పరిధిలోని ఒకటో వార్డు బూడిదగడ్డలో ఆదివారం ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే వనమా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రతిపక్ష పార్టీలు సైతం ఏ రోజు రోడ్డెక్కి నిరసనలు చేసినా పాపాన పోలేదని అన్నారు. మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకంగా చైర్‌పర్సన్ వాహనానికి అద్దె చెల్లిస్తున్నారని, ఇది సరైంది కాదని అద్దె చెల్లింపుపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గంధం మల్లికార్జున్, శనిగరపు నిరంజన్ కుమార్, శరత్, జర్పుల కల్యాణ్, గుగులోత్ కల్యాణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చుంచుపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:



ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. విద్యానగర్ కాలనీ ఉప సర్పంచ్ భర్త శ్రీవనమా పిచ్చయ్య మృతికి సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనగర్‌కాలనీలో ఇటీవల మరణించిన ఆర్టీసీ యూనియన్ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీచారీ కుటుంబ సభ్యులను పరామర్శించి గుండె ధైర్యం చెప్పి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, పెయింటర్ రాజేష్, రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

పాల్వంచ, జూలై 2 - ప్రభాతవార్త: పాల్వంచ వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. విజయసాయి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత డాక్టర్ గోపీనందన్ పెండ్యాల అనూపలక్ష్మిలను సన్మానించారు. సాయిసుధా ఆస్పత్రి అధినేత డాక్టర్ సుధాకర్, గౌరీ ఆస్పత్రి అధినేత డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ స్వాతిలను సన్మానించారు. ఇంత మంచి డాక్టర్లు దొరకడం పాల్వంచ పట్టణానికి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి మల్లేష్, మణి, డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, వంకధార ఇందిర, దారా నరసింహారావులు పాల్గొన్నారు.



# తెలంగాణ జన గర్జన సభ























# మండలంలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వవిప్ రేగా

<u>పినపాక,జూలై02,ప్రభాతవార్త.</u>

ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన పలువురు బాధితులను పరామర్శించారు. దుగినేపల్లి ఎంపీటీసీ ఉమాదేవి కుమారుడు సాయికిరణ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా పరామిర్శ ంచారు. ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులోని శ్రీ రామ్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గుండారపు ముత్తయ్యను పరామర్శించి రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. పాండురంగాపురంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు చెన్నకేశవులు తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం కొత్తూరు గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమరారం గ్రామానికిచెందిన కుర్సం పడగయ్య అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబసభ్యుకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి,ఎంపీపీ గుమ్మడి గాంధీ,పార్టీ జిల్లా నాయకులు కోలేటి భవానిశంకర్,ఆత్మ కమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య,సహకార సంఘం అధ్యక్షులు రవిశేఖర వర్మ,ఎంపీటీసీ ఖాయం శేఖర్,సొసైటీ డైరెక్టరు కామేశ్వరరావు,పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## లలిత్‌కుమార్‌ను సన్మానించిన ప్రభుత్వ విప్ రేగా

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :</u>



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ బదిలీపై కొత్తగూడెం కార్పోరేట్ ఎస్వోటూ డైరెక్టర్(ఆపరేషన్)గా వెళ్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు ఒకే టైం విధానం అమలు చేయాలి

**-ఐఎన్‌టీయూసీ మణుగూరు**

**ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :</u>




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు ఒకే టైం విధానాలు అమలు చేయాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన ఆదివారం పీవీ కాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు కాంట్రాక్టు కార్మికులకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు టైం విధానం అమలు చేయాలన్నారు. ప్రతి నెల 7 తేదీలోపే జీతాలు చెల్లించాలని ఇప్పటికే ఒప్పందం జరిగినప్పటికీ కొంత మంది కాంట్రాక్టర్లు అమలు చేయడం లేదన్నారు. తమకు ఇష్టం వచ్చినట్లుగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని అలాంటి వారిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

<u>ప్రభాతవార్త- హన్మకొండ:</u>

31 డివిజన్ న్యూశాయంపేట బస్‌స్టాప్ కూడలి ఇందిరాగాంధీ విగ్రహం నుండి శాయంపేట రైల్వే ట్రాక్ వరకు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని న్యూశాయంపేటలోని ప్రధాన రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆదివారం శాయంపేటలోని బస్టాండు కూడలి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ కాజిపేట మండల కార్యదర్శి తోట మల్లేషం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ న్యూశాయంపేట హంటర్ రోడ్డు 31 డివిజన్‌లోని ఇందిరాగాంధీ బస్టాండ్ కూడలి నుండి రైల్వే ట్రాక్ వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని బడ్జెట్ కూడా కేటాయించి శిలా శాసనం ప్రారంభం చేసి సంవత్సరాలు గడిచినా రోడ్డుకు అతిగతి లేదు. గ్రేటర్ కార్పొరేషన్ అధికారులకు అనేక సార్లు వినతులువి వచ్చినప్పటికి కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిగురు శ్రీనివాస్, కుమార్, భాగలక్ష్మి, మూర్తి, లక్ష్మణ్, భాగ్య, వసంత, రాజు, శ్రీను, రమేష్, రాణి, కవిత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

<u>అశ్వాపురం,జూలై02,ప్రభాతవార్త.</u>



యేండ్ల తరబడి పెండింగ్‌లోవున్న గిరిజనుల పోడుభూములకు పట్టాలు అందజేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీకి ఆదివారం మల్లెలమడుగు గిరిజనులు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిపై హక్కు పత్రాలు పొందినందుకు సంతోషంగా వుందని,భూమిపై భరోసా కల్పించిన స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి,ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు గిరిజనులు పాల్గొన్నారు.

## నేడు షిర్డి సాయినాథ ఆలయంలో ప్రత్యేకపూజలు,అన్నదానం

<u>అశ్వాపురం,జూలై02,ప్రభాతవార్త.</u>

గురుపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం అశ్వాపురంలోని కాలవబజార్‌లో వున్న షిర్డి సాయినాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు. ఉదయం తొమ్మిదిగంటలకు సాయినాధునికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం,సహస్ర గులాబి అభిషేకం అనంతరం మధ్యాహ్నం ఎంపీపీ ముత్తినేని సుజాత,వాసు దంపతులు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో తుర్రంవారిగూడెం,కొమ్ముగూడెం భక్తులు అధికసంఖ్యలో హాజరై సాయినాధుని ఆశీస్సులు పొందాలని అలయ కమిటి సభ్యులు కోరారు.

## ఆటో కార్మికులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**- ప్రభుత్వ చీఫ్‌విప్**

<u>ప్రభాతవార్త- హన్మకొండ:</u>

ఆటో కార్మికులు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చిఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ క్రాస్‌రోడ్డులోని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆటో అడ్డ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్‌విప్ హాజరై మాట్లాడుతూ ఆటో అడ్డాను ప్రారంభించుకున్నందున ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ఆటో అడ్డానే కాదు నగరంలో ఉన్న ఆటో కార్మికుల అందరికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అంబేద్కర్ క్రాస్ రోడ్డు అడ్డ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనా వెంకన్నకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జన సమీకరణతో ఓరుగల్లును పోరుగల్లుగా మారుద్దాం

**-కాంగ్రెస్ రాష్ట్రంలో ఎక్కడుంది?**

**-దుబ్బాక నుండి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు డిపాజిట్లే దక్కలే**

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్**

<u>ప్రభాతవార్త- హన్మకొండ:</u>



ఈ నెల 8న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యే బహిరంగ సభకు విజయసంకల్ప సభకు జన సమీకరణతో ఓరుగల్లును పోరుగల్లుగా మారుద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ ప్రకటించారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కాలనీలో ఎస్వీ కన్వేన్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, గిరికపాటి మోహన్‌రావు, మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, జి.విజయరామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్‌రెడ్డి, బంగారు శ్రుతి హన్మకొండ వరంగల్, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, గంగాడి క్రిష్ణాఆరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో రాహుల్‌గాంధీతో హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన బహిరంగ సభకు లక్షల మంది జనాన్నీ సమీకరించిందట రాష్ట్రంలో ఉనికే లేని కాంగ్రెస్ పార్టీయే అంత జనాన్ని తీసుకొస్తే, బిఆర్ఎస్‌కు అసలు సిసలైన బిజెపి నిర్వహించబోయే అందునా ప్రధాని నరేంద్రమోదీ హాజరుకాబోయే బహిరంగ సభకు ఇంకెన్ని లక్షల మంది జనాన్ని సమీకరించాలో ఆలోచించండి. 15లక్షలకు తక్కువ కాకుండా జన సమీకరణ చేసి ఓరుగల్లును పోరుగల్లుగా మార్చిన చరిత్ర స్రుష్టిద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ కిరాణం దుకాణం లాంటిది. కేసిఆర్ దృష్టిలో ఆ పార్టీ అంటేనే షాపింగ్ మాల్ లాంటిది. ఇప్పుడు ఆ పార్టీలో మరో కాస్ట్‌లీ మెటీరియల్ వచ్చి చేరింది. కేసిఆర్ దగ్గర డబ్బులకు కొదవలేదు. ఎంత డబ్బైనా పెట్టికొనేందుకు కేసిఆర్ సిద్దంగా ఉన్నారన్నారు. బిజెపికి త్యాగాల చరిత్ర ఉంది. కార్యకర్తలెందరో జైలు పాలయ్యారు. సామ జగన్మోహన్‌రెడ్డి వంటి వారు ప్రాణాలనే త్యాగం చేసిన చరిత్ర ఓరుగల్లుకు ఉంది. ఇంతటి పవిత్రమైన గడ్డకు ప్రపంచమే దిబాస్ అంటూ కీర్తించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాబోతున్న నేపథ్యంలో ఆయనకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికి చరిత్ర స్రుష్టిద్దామన్నారు. అలాంటి మోదీ తెలంగాణలో బిజెపి కార్యకర్తల పోరాటాలను బేష్ అన్నారు. నన్ను భుజం తట్టి బేష్ అన్న సంగతిని మీరంతా చూశారు. నన్ను అనడమంటే అది నా గొప్పకాదు. మీ అందరి పోరాటాలే కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో సభ పేరుతో నెల రోజుల నుండి అష్టకష్టాలు పడుతూ చేమటోడుస్తోంది. ఆ పార్టీ నిర్వహించేది పాదయాత్ర ముగింపు సభనా? జాయిన్సింగ్స్ సభనో అర్థం కానట్లుగా ఉందన్నారు. ఎవరికి వారే గొడవలతో నిమగ్నమయ్యారన్నారు. ఓరుగల్లులో 8న జరగబోయే సభకు మరో 5 రోజులే సమయమైంది. మోదీని చూసేందుకు ప్రపంచమంతా తహతహలాడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని కనివిని ఎరుగని రీతిలో జనాన్ని సమీకరించి చరిత్ర స్రుష్టిద్దామన్నారు. సభ సక్సెస్ కోసం కష్టపడిన నాయకులకు పార్టీ భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత ఇవ్వబోతుందన్నారు.

# ఉపాధ్యాయులు ఐదుగురు...విద్యార్థులు నిల్...

**- కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాల దుస్థితి**

**చందుర్తి, ప్రభాతవార్త :**







ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక్క అడ్మిషన్ కూడా రాకపోవడం శోచనీయం. గత సంవత్సరం ఇదే పాఠశాలలో 14 మంది విద్యార్థులు నమోదు కావడం జరిగింది. ఈ సంవత్సరం ఆ విద్యార్థులు కూడా ఈ పాఠశాలకు రాకుండా ఇతర పాఠశాలకు వెళ్లారు. దీంతో ఈ పాఠశాలకు కేటాయించిన ఐదుగురు ఉపాధ్యాయులు ఖాళీగానే ఉన్నారు. విలేకరుల బృందం పాఠశాలను సందర్శించగా ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేయడం కనిపించింది. ఐదుగురు ఉపాధ్యాయులు విధుల్లో ఉన న్నప్పటికీ ఒక విద్యార్థి కూడా నమోదు కాకపోవడం విశేషం. విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను గ్రామస్తులు ఇతర అవసరాలకు వినియోగిం చుకుంటున్నారు. ఉపాధ్యా యులకు వేలాది రూపా యలు వేతనం ఇవ్వగా అందు కు తగ్గట్టుగా పనిచే యక పోవడం ఎంత వరకు సమంజ సమని పలు వురు చర్చించు కుంటున్నారు. గత సంవత్సరం విద్యా ర్థుల సంఖ్య తక్కువ ఉండడంతో ఉపాధ్యా యులను వారంలో మూ డు రోజుల పాటు ఇతర పాఠశాల లకు డి ప్యూటేషన్‌పై పంపారు. ఈ సంవత్సరం ఈ ఉపాధ్యా యలను ఏ పాఠశాలకు కేటాయించు కోక పోవడంతో ఇక్కడే ఉండిపోయారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి విద్యార్థులు లేని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలకు బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సనుగుల గ్రామంలో జలపతి తాండాలో ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు నమోదు కాగా ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ శుక్రవారం లీవ్‌లో ఉండగా శ్రీలత అనే ఉపాధ్యాయురాలు విధుల్లో ఉన్నారు. అలాగే దేవుని తండా ప్రాథమిక పాఠశాలలో 17 మంది విద్యార్థులు నమోదు కాగా శుక్రవారం ఏడుగురు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ప్రధానోపాధ్యాయులు రమేష్ సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చారు. మారుమూల పాఠశాలలో ఉపాధ్యాయులు వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నట్లు ఇక్కడి ప్రజలు తెలిపారు. ఇది ఏమైనా మారుమూల ప్రాంతంలో ఉపాధ్యా యులు సమయ పాలన పాటించకపోవడంతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది. ఈ విషయమైనా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు మల్లారెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం బడిబాట కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఉపాధ్యాయు లను ఉంచి మిగతా వారిని ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, సమయపాలనపై దృష్టిసారి స్తామన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, సబిత ఇంద్రారెడ్డిని ఆదివారం ఇంజ మహేష్ మాదిగ కలిశారు. రాజాపేట మండల ఎంఈ, ఎఫ్ కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలో అధిక ఫీజులు, వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూలు కాలేజీలపై చర్య తీసుకోవాలని, తెలిపి యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు మంచాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని 3వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్వర్యంలో పోచమ్మ బోనాలను నిర్వహించారు.మహిళలు పోచమ్మ తల్లికి బోనాల నిర్వహించారు.వార్డులోని ప్రజలందరు అంగరంగ వైభవంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.వర్షాలు సకాలంలో పడాలని అన్నారు. మన సంస్కృతి,సంప్రదాయలను కాపాడుతూ అషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగ విశిష్టత భావితరాలకు తెలిసేలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రాంమోహన్, గీతనగర్ అభివృద్ధి కమిటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జ్ఞాన సంపదను సమాజాభివృద్ధికి వినియోగించాలి

**-వోపా రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



విద్యతో సంపాదించిన జ్ఞాన సంపదను సమాజాబివృద్ధికి వినియోగించాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా)రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి సూచించారు. మానకొండూర్ నియోజకవర్గం వోపా ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్ఎండిలోని తాపాల నృసింహస్వామి వారి ఆలయంలో పదో తరగతిలో అత్యదిక మార్కులు అత్యదిక మార్కులు పొందిన వారికి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహంచారు.ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రహ్మణుల కోసమే వోపా ను ఏర్పాటు చేమడం జరిగిందని తెలిపారు.వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ జిల్లాలోని నిరుపేద విశ్వ బ్రహ్మణులకు నిస్వార్ధ సేవలు చేస్తున్నవారికి జాతి రుణపడి ఉంటుందని అన్నారు.విద్యతో వినయం,వినయంతో సమాజంలో గౌరవం అబిస్తుందని తెలిపారు.గ్రామాల్లో విశ్వ బ్రహ్మణులు అందరూ సంఘటితంగా ఉంటూ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేలా కృషి చేయాలని కోరారు.ముత్తోజు అవినాష్,వెల్ది అక్షయ,పెద్దపల్లి నక్షత్ర లకు మెదటి,ప్రథమ,ద్వితీయ,తృతీయ,పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో వోపా జిల్లా అద్యక్షులు కట్ట విష్ణువర్దన్,ముగ్దంపూర్ కాలనీ అద్యక్షులు గద్దె సత్యనారాయణచారి, వోపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య,మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు సుగుర్తిజగదీశ్వరాచారి,సలహాదారులు చిలుముల బాలనాగాచారి,ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి,ఉపాద్యక్షులు పెద్దప్యాట రాజు,జిల్లావోపా సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, అనొదరాచారి,కనపర్తి సుధాకర్,రావుల సత్యనారాయణ, వంగళ చక్రపాణి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరూ ఐక్యంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో గతంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగగా ఇందులో భాగంగా పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి ఇంటికో బోనాన్ని డప్పు చప్పుళ్లతో, బైండ్ల పూజారుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలతో పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దప్పుల లక్ష్మి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ ఉపసర్పంచ్ ముకుందరావు, నాయకులు ఇందూరి రాములు, ఆకుల ఎల్లయ్య, తర్రె లక్ష్మణ్, పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందని సుబ్బు తండ్రి రాములుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. రుద్రవరం గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ఉరగొండ వెంకటేశ్, పొవారి ప్రశాంత్, ఎరగొక్కుల వెంకవ్వ స్వర్గస్థులయ్యారు. దీంతో వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి 25 కిలోల చొప్పున 75 కిలోల బియ్యం వితరణ చేశారు. సర్పంచ్ ఊరడి రాంరెడ్డి తదరపున 25 కిలోల చొప్పున 75 కిలోలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డు సభ్యులు తునికి కనకరాజు, అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ పార్వతి భూమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ వంకాయల రాజశేఖర్, తాడెం లచ్చయ్య, ఉరగొండ వేణు, ఊరడి రవి, తాడెం శ్రీనివాస్, ఎరుకలి మల్లారెడ్డి, ఉరగొండ ప్రభాకర్,పాల్గొన్నారు.

## నూతనంగా ఎనికైన నాయకులను సన్మానించిన తీగల శేఖర్ గౌడ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంచార్జి 2 సారి ఎన్నికైన అవునూరి దయాకర్ రావుని పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా తీగల శేఖర్ మాట్లాడుతూ పార్టిని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడేపు లక్ష్మినారయణ, భాస్కర్, సత్యనారయణ, సత్యం, అయిబ్‌కాన్ జ్ఞానేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, స్నేహారెడ్డి, కోమురమ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పట్నాల వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పట్నాల వేడుకల్లో ఇన్‌చార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్ధిక సాయం ముదిరాజ్ సంఘం నాయకులు సిల్ల రాములు,సభ్యులు,మనోహర్,,రాజమల్లు,సిల్ల కుమార్,తునికి స్వామీ,యూత్ సభ్యులు సిల్ల గంగాధర్,వినోద్,జంగపల్లి రమేష్,కాంగ్రేస్ డివజన్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గోపు మల్లారెడ్డి,గూడ కనకయ్య,కంది శ్యామ్ సురేందర్ రెడ్డి,ముంజ శ్రీకాంత్,కొమ్మ శ్రీనివాస్,సింగం శ్రీనివాస్,బుర్ర లక్ష్మణ్,ముంజ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## చెర్వుఅన్నారం నూతన పాలసొసైటీ పాలకవర్గం ఎన్నిక



*కట్టంగూర్,జూలై 2 ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం పరిధిలోని నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఆదివారం పాలకమండల సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన చైర్‌పర్సన్‌గా సూరారపు జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోగా పాలకవర్గ డైరెక్టర్లుగా దెండె యాదయ్య, నంద్యాల అనంతరెడ్డి, ఊట్కూరు యాదయ్య, నంద్యాల అంతిరెడ్డి, అద్దంకి లింగయ్య, కక్కిరేణి యాదమ్మ, కక్కిరేణి మల్లయ్య, దెండె లక్ష్మమ్మ, ఇరుగు వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మదర్ డెయిరీ సూపర్‌వైజర్ కాసర్ల సాగర్‌రెడ్డి, వేతన కార్యదర్శి పొన్న అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సిసిరోడ్లు: పిఎసిఎస్ చైర్మన్



*కట్టంగూర్, జూలై 2 ప్రభాతవార్త*

పల్లెల సమగ్రాభివృద్ధికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంతో చొరవ తీసుకుంటున్నారని, అందులో భాగంగాల్లో ఆయా గ్రామాల్లో సిసి రోడ్లకు,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని కట్టంగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఎసిఎస్) చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి,పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డిలు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం వారు మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో రూ.ఐదు లక్షలతో మంజూరై సిసి రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పల్లె అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే చిరుమర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయిటిపాముల ఎంపిటిసిలు బెల్లి మహాలక్ష్మిసుధాకర్, వీరమ్మసైదులు, వార్డుసభ్యులు గోపగోని లింగమ్మ,జానయ్య, అనంతుల సైదులు, వంటెపాక దశరథ, ముక్కెర నాగరాజు, జంగిలి జలెంధర్, చెవుగోని మారయ్య, పొలెబోయిన నాగరాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు పోడు భూములకు ఇవ్వడం హర్షనీయం

*కట్టంగూర్, జూలై 2 ప్రభాతవార్త*



గిరిజనులకు పోడు బ. ˇా వ ు ల క ˇ ు పట్టాలివ్వడంపట్ల రాష్ట్ర ఆదివాసుల గిరిజనల తరఫునుంచి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు క ˇ ల ్వ క ˇ ు ం ట్ల చంద్రశేఖరరావుకు ఆదివాసి గిరిజన తరఫునుంచి తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు. 2005లో జీవో 142 కేంద్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జీవోను విడుదల చేసింది. అప్పుడు ఉమ్మడి రాష్ట్రాల పాలకులు. ప్రభుత్వాలు. ఆదివాసి గిరిజనలను విస్మరించాయన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణలో ఉన్న ఆదివాసి గిరిజనులకు మన తెలంగాణ సిఎం కెసిఆర్ ఆ జిఓను 2005 నెంబర్ 142 ఇప్పుడు అమలుపరిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి గిరిజనులకు రాష్ట్రవ్యాప్తంగా 4. లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్షి నరసింహ, ఆదివాసి గిరిజన రాష్ట్ర సీనియర్ నాయకులు,న్యాయవాది డాక్టర్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ సమ్మెను జయప్రదం చేయాలి



*దమ్మపేట, జూలై 2 ప్రభాతవార్త:*

ఈనెల 6వ తేదీన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.24వేల వేతనం ఇవ్వాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూచేపడుతున్న సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొని ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని అన్నారు. హక్కులను సాదించుకొనుటకు గాను అవసరమైతే జైలుకి వెళ్ళడానికైనా సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ మూడి శివకృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వరావు, రాంబాబు, బసవయ్య, రామకృష్ణ, మోహన్‌రావు, అన్నవరం, రాములు, ఆకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ



*అశ్వారావుపేట రూరల్, జూలై 2 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం ఆసాడ బోనాల వేడుకను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను నెత్తిన పెట్టుకొని పలు ఆలయాలను మేళ తాళాలతో దర్శించుకొని కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. పట్టణంలోని దొంతికుంట వద్ద గల మద్దిరావమ్మ గుడి సెంటర్ వద్ద నుండి కోటమైసమ్మ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, మహాలక్ష్మి ఆలయం, కోనేటిబజార్ ముత్యాలమ్మ ఆలయం, రామాలయం, భద్రాచలం రోడ్‌లోని సాయిబాబ ఆలయం, బస్టాండ్ సెంటర్‌లోని విఘ్నేశ్వర ఆలయాలను దర్శించుకొని జంగారెడ్డిగూడెం రోడ్‌లో గల కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులను సమర్పించుకున్నారు.

## బూత్ స్థాయిలో కార్యకర్తలు పనిచేయాలి



*నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త*

మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో అల్పకాలిక విస్తారక్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లతీఫ్, బండారు రవి, కొల్లు శ్రీను, ఆకుల లక్షి మ్మ, నాగయ్య పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

*నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త*

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకై నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిర్వహించే మహాధర్నాలను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిరి ్మంచుకున్న ప్రతి ఒక్కరికీ 125 గజాల స్థలం ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. డబుల్

## నేడు రంగనాథస్వామి ఆశ్రమంలో అన్నదానం

*దమ్మపేట ఏజెన్సీ, జూలై 2, ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం, వడ్లగూడెం సమీపంలోగల దుర్గా మల్లేశ్వరస్వామివారి గుట్ట వద్ద గురుపౌర్ణమి సందర్భంగానేడు రంగనాథస్వామి ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆశ్రమ ట్రస్టు సభ్యులుఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ సోమవారం ఉదయం అభిషేక కార్యాక్రమంతో ప్రారంభమై గురు చరిత్ర పారాయణం, గురు పూజ, షిర్డీ సాయినాథుని భజన, బాబా హారతి అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గురువారం వృద్ధులకు అన్నం పార్సిల్ చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఆశ్రమంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణం జరుగుతుందనిఈ నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. నేడు జరిగే దైవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా దర్శించుకొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన తిమ్మాపురం గ్రామస్థులు



*అశ్వారావుపేట అర్బన్, జూలై 2 ప్రభాతవార్త:*

మండలంలోని వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం గ్రామస్థులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆదివారం కలిసారు. గ్రామంలో సుమారు 30ఏళ్ళుగా విద్యుత్ సౌకర్యం లేకుండా చీకట్లోనే బ్రతికన నేపథ్యంలో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి విద్యుత్ సౌకర్యంపై హర్షం వ్యక్తం చేస్తూ మంచినీరు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన గ్రామంలో బోరు వేసి ఇంటింటిక నల్లా కనెక్షన్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ ఆటోలు వేసుకొని రావడం ఎందుకమ్మా పిలిస్తే నేనే వచ్చేవాడిని కదా అని అనడంతో పాటు వారికి ఆటో కిరాయి కూడా ఇచ్చి పంపించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిని శివశంకర్‌ప్రసాద్, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

## జనగర్జన సభకు వెళ్తున్న వాహనాలు నిలిపివేత



*అశ్వారావుపేట అర్బన్, జూలై 2 ప్రభాతవార్త:*

ఖమ్మంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభకు వెళ్తున్న పలు వాహనాలను స్థానిక పోలీస్‌లు పట్టణంలో ఆదివారం నిలిపివేశారు. రాహుల్ గాంధీ హాజరౌతున్న సభలో పొంగులేటి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోబోతున్న నేపథ్యంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అన్ని గ్రామాల నుండి జనగర్జన సభకు ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా భద్రత పరమైన అంశాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్‌లు వాహనాలను అడ్డుకొని ఊట్లపల్లి రోడ్‌లో నిలిపవేశారు. కాగా డ్రైవర్‌లు మాట్లాడుతూ తమకు వచ్చే ఆదాయాన్ని అడ్డుకోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ ఆవేదన చెందారు.

# ప్రత్యామ్నాయం చూపేదాక ప్లాంటేషన్ వదలం

*కారేపల్లి, (ప్రభాతవార్త), జూలై 2*

సింగరేణి మండలం ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన పోడు సాగుదారులు తమకు ప్లాంటేషన్‌కు బదులుగా ప్రత్యామ్నాయం చూపేదాక పోడుభూములను వదలమని తేల్చి చెపుతున్నారు. ప్లాంటేషన్ పోడుపై పట్టువీడని పేదలు కుటుంబాలతో ఆదివారం కూడా భూముల వద్దే ఉన్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఊటుకూరు ఫారెస్ట్ బీట్ పరిదిలోని మాణిక్యారం,ఎర్రబోడు పరిదిలోని 43 కుటుంబాలకు చెందిన 93 మంది నిరుపేదలకు 250 ఎకరాల్లో గత కొన్నేళ్లుగా పోడు సాగుచేసుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారు. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని నమ్మించి ఫారెస్ట్ అధికారులు 250 ఎకరాల్లో ప్లాంటేషన్ వేసారు. ఆ తరువాత అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో





2020లో ప్లాంటేషన్ వేయాలని ఫారెస్ట ఉన్నతాధికారులు వత్తిడితో పోడు సాగుదారులతో స్తానిక అటవీసిబ్బంది ఒప్పందం చేసుకున్నారు దీని ప్రకారం పోడు భూమిలో సగం పా ్లంటేషన్‌కు మిగతాది వ్యవసాయం చేసుకోవటానికి అంగీకారం కుదిరింది. దానికి సమ్మతి తెలిపిన పారెస్ట్ ప్రత్యామ్నాయంగా కొంత పోడు భూమిని సేకరించి బాదితులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్లాంటేషన్ వేసిన అధికారులు ఇచ్చిన హామీ మర్చిపోవడంతో ప్రయోజనం లేదని పోడు సాగుదారులు శనివారం నుండి ఆ భూముల వద్దనే మకాం వేసారు. సమాచారం తెలుసుకున్న పోడు అధికారులు, పోలీసులు సాగుదారులతో మాట్లాడుతున్నారు. కాగా ప్రత్యా మ్నాయం భూమి ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని పోడు సాగుదారులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించే క్రమంలో అటవీ అధికారులు సమాయత్తం అవుతున్నారు.




## రోడ్డు పనులు ప్రారంభించాలని పాదయాత్ర




*కారేపల్లి, (ప్రభాతవార్త), జూలై 2*

కోటమైసమ్మ ఆర్చి నుండి సీతారాంపురం వరకు బిటి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ ఆదివారం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. దాసరి మల్లయ్య నాయకత్వంలో ఈ పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రహదారి పనులు వెంటనే ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కేటాయించిన నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బానోతు బన్సీలాల్, కొండబోయిన నాగేశ్వరరావు, నరేంద్ర, వజ్జా రామారావు, తేజావత్ చందూనాయక్, పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం

*కోదాడ రూరల్, జూలై 2 (ప్రభాతవార్త)*

బిఆర్ఎస్ సర్కారు చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని, కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్దిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. బిఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను



[illegible] నిర్మిస్తుందన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు అందించడంతో పాటు దశాబ్దాల భూవివాదాలకు తెరదించి భూ యజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసానిస్తుందన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్దిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, మండల శాఖ అధ్యక్షుడు సలీం, అధ్యక్షురాలు గీత, నాయకులు శేషు, ఖాజా, సురేష్, గాంధీ, బుచ్చయ్య, భిక్షం, అంబేద్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి



*నడిగూడెం, జూలై 2 (ప్రభాతవార్త)*

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి తోడ్పడతాయని డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండాలో రామునాయక్ యూత్ అధ్యక్షుడు రామ్‌లక్ష్మణ్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన గ్రామీణ క్రీడలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు రాణించాలన్నారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్, టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సురేష్, వీరన్న, పవన్, మల్సూరు, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌నాయుడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత

*కోదాడ రూరల్, జూలై 2 (ప్రభాతవార్త)*

ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని నల్లబండగూడెంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా లక్ష్మీ గణపతి, చండీ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వకాలం నుండి కూడా ప్రజలు సుభిక్షంగా ఉండాలని యజ్ఞాలు, హోమాలు ఆచరించడం తెలంగాణ ప్రజల సంస్కృతిగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లోక కల్యాణం కోసం అనేక సార్లు యజ్ఞాలు, యాగాలు చేశారన్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పాడి పంటలు కలగాలని శ్రీ షిర్డి సాయిబాబాను వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య సోదర స్నేహపూర్వక సంబంధాలు పెంపొందుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సర్వమతాల ధర్మరక్షణకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. దేవాలయాలు ప్రజల



సంస్కృతిక జీవన నాడులు అన్నారు. ఆలయాల్లో జరిగే వేడుకలతో ప్రజలు ఆనందోత్సాహాలతో పాటు భక్తి మార్గాలు పెరుగుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారాలు అన్ని వేళలా ఉంటాయన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంతో యాగాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను ఘణంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితారెడ్డి, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, సొసైటీ చైర్మన్ రమేష్, ఎంపిటిసి క్రాంతికుమార్, ఆలయ చైర్మన్ నలపాటి నర్సింహారావు, మాజీ సర్పంచ్ రంగారావు, కోటేశ్వరరావు, గోపి, శ్రీను, పూర్ణచందర్‌రావు, ఆదినారాయణ, ముండ్రా నర్సింహారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

*నడిగూడెం, జూలై 2 (ప్రభాతవార్త)*



జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. ఆదివారం తెలంగాణ జనగర్జనకు ఖమ్మం తరలివెళ్లిన సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి అధికార బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. దేశం అభివృద్ది చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు.

# బిజెపికి అవకాశం ఇవ్వాలి : ఇంటింటి ప్రచారంలో నాయకులు

ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలోని 20వ వార్డులో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. వార్డు అధ్యక్షుడు పెనుగొ ండ రవివర్మరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేంద్ర, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆరు రోజులుగా పట్టణ ంలోని పలు వార్డుల్లో నీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మత్తుల పేరుతో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ట్యాంకర్లతో నీరు సరఫరా చేసినప్పటికీ సరిపోవడం లేదన్నారు. ఇ ంటి పను ్నలు, విద్యుత్ చార్జీలు పెంచడం ప్రధానం



కాదని, నీరు సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద మంజూరు చేసిన నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించడంతో పాటు అర్హులైన నిరుపేదలందరికీ ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సి ంహ, ధనుంజయనాయుడు, పట్టణ అధ్యక్షుడు అభి, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూరుగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్, సభ్యులు పరిపూర్ణాచారి, క్రాంతిరెడ్డి, వెంకన్న, విజయకృష్ణ, హరికృష్ణ, పరశురాములు, నర్సి ంహ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ వీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించదు

కోదాడ టౌన్, జూలై 2 ప్రభాతవార్త

భారత్ - పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన లాన్స్ నాయక్ పి. గోపయ్యచారి త్యాగం చిరస్మరణీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఇండియన్ వెటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్‌నాయక్ గోపయ్య చారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువులు దేశ సరిహద్దులు దాటి రాకుండా సరిహద్దుల్లో నిలబడి పహారా కాసి దేశ



ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. కుటుంబాలను వదిలి జీవితాలను త్యాగం చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సైనికులు నిజమైన దేవుళ్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైనికుల త్యాగాలను విస్మరించదన్నారు. దేశం కోసం ప్రాణం త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రాణత్యాగంతో గోపయ్యచారి రాష్ట్ర పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా చాటారని కొనియాడారు. గోపయ్య చారి ఆశయాలను సాధించాలన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెటరన్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటరన్స్ అసోసియేషన్ సభ్యులు, గోపయ్య చారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల పాలకులది సవతి తల్లి ప్రేమ

కోదాడ టౌన్, జూలై 2 ప్రభాతవార్త

ప్రతి సారి ఎన్నికలు రాగానే బీసీల పట్ల పాలకులు కపట ప్రేమ వలకబోస్తూ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర తెలంగాణ అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం స్థానిక పెరిక హాస్టల్‌లో జరిగిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయి బీసీ సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బీసీల మధ్య ఐక్యత లేకపోవడంతో బీసీల మధ్య చిచ్చులు పెట్టి అగ్రవర్ణాల వారు పబ్బం గడుపుకుంటున్న విషయాన్ని బీసీలంతా గ్రహించాలని, ఇంతకాలం పాలకులు చెప్పే మోసపూరిత మాటలకు బలైపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ



ఐక్యత ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని తద్వారా బీసీలకు చట్టబద్దంగా రావాల్సి న అన్ని రకాల హక్కులు పొందవచ్చ ్నా ్నరు. ఓటు అనే ఆయుధం ద్వారానే ఇది సాధ్యమవుతుందని, రానున్న కాలంలో బహుజనులది రాజ్యాధికారం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోనూ బీసీ స ంక్షేమ సంఘంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణం పూర్తి చేయాలని, ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొ ంటున్న సమస్యలు వర్ణనాతీతమన్నారు. కోదాడ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటనరమణాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లేపల్లి అంజి, ధూళిపాల ధనుంజయనాయుడు, గాలి శ్రీనివాస్‌నాయుడు, పచ్చిపాల రామకృష్ణ, వీరబోయిన లింగయ్యయాదవ్, ధూళిపాల శ్రీనివాస్, నిగిడాల వీరయ్య, బచ్చు రాజ్యం, శెట్టి రామచందర్‌రావు, పిల్లుట్ల శ్రీనివాస్, శ్రీనివాస్ తాడోజు, శ్రీకాంత్‌చారి, బర్మావత్ సీతారాంసింగ్, ఎర్రసాని నాగమణి, మండవ నాగమణి, కొండ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద గడపకు పెద్ద కొడుకునవుతా: డాక్టర్ అంజి యాదవ్

అనంతగిరి, జూలై 2 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి పేదవారి కకుటుంబంలో నేనుంటా అంటూ ముందుకు వచ్చి వారిని ఆదరించి వారికి చేదోడు వాదోడుగా ఉంటానని డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వసంతాపురం గ్రామానికి చెందిన సాలె వినయ్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురయ్యాడన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో ఏదైనా ఇబ్బంది జరిగితే ఆ కుటుంబ ం ఆర్థికంగా ఎన్నో



ఇబ్బందులకు గురి అవుతుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో పేదవారు కూడబెట్టుకున్న కొద్దిపాటి డబ్బులు విద్య, వైద్యానికి ఖర్చుపెట్టి ఆ కుటుంబం నానా ఇబ్బందులకు గురవుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యాన్ని వారికి ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంతో ఎంతో మందికి అండగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, శేఖర్, బండి గోపి, కతి ్తమాల వెంకన్న, పులిగండ్ల శ్రీనివాసరావు, మొండితోక రాములు, సాయి, యేసు, నెమ్మాది శ్రీను, మొండితోక బాబు, రాకేష్, బూక్యా రాంచ ంద్, సాలె గోపి తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



తల్లాడ, జులై 02, ప్రభాతవార్త

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాహుల్‌గాంధి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరటం కోసం ఏర్పాటు చేసిన ప్రజాగర్జన సభకు తల్లాడ మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు పొంగులేటి అభిమానులు



తరలివెళ్ళారు. గత నాలుగు రోజుల నుండి అనుచరులు ఖమ్మం సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేయగా దాదాపు ఆటోల్లోనే కార్యకర్తలు నినాదాలు చేసుకుంటూ తరలివెళ్ళారు. తల్లాడ, అన్నారుగూడెం, మల్లారం, కేశవాపురం, కుర్నవల్లి, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, కలకొడిమ, మిట్టపల్లి గ్రామాల నుండి కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, షేక్ యాకుబ్‌పాషా, పోట్రు శ్రీను, పగడాల లచ్చిరెడ్డి, మీర్జా మైబు, వడ్డే రామారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, నారపోగు వెంకట్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్, ఎర్రి కృష్ణారావు, కటికి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జన గర్జన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు మట్టా ఆధ్వర్యంలో కార్ల ర్యాలీ

సత్తుపల్లి, జూలై 2, ప్రభాతవార్త:





జిల్లా కేంద్రమైన ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జన గర్జన సత్తుపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఖమ్మం ఎస్ఆర్. గార్డెన్ సమీపంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభకు ఏఐసిసి నాయుకలు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కార్ల ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు సభకు తరలివెళ్లారు. ఈ సభకు వెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆటంకాలు కల్పించి అటు పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీల పేరుతో జనాలను నిలుపుదల చేయాలనే ప్రయత్నాని సైతం చేధించుకొని ఖమ్మం సభకు హాజరై విజయవంతం చేయడం జరిగిందని దయానంద్ అన్నారు. ఈ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జన గర్జన సభకు హాజరైన ప్రతి కార్యకర్తకు, అ భిమానులకు, నాయకులకు దయానంద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పంచాయతీలలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త): గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ నెల 6వ తేదీన జరుగనున్న గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ నందు మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన 100 మంది గ్రామ పంచాయతీ కార్మికులతో జనరల్‌బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ పిఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం ప్రతి కార్మికుడికి రూ.19వేలు వేతనం ఇవ్వాలని, జిఓ నెంబర్ 51ని సవరించాలని వారు చెప్పారు. గ్రామ పంచాయతీ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను వర్తింప చేయాలని వారు చెప్పారు. ఈ నెల 6వ తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు తమ మద్దతును ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పొట్టపింజర బాబు, లక్కం రామారావు, రామ్‌తల్లా, కందుల బాబు, నాగరాజు, సైదులు, అనిత, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు కందాళ ఆర్థిక సహాయం



నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త): ఇటీవల చెరువుమాధారం, నాచేపల్లి, మంగాపురంతండా, మండ్రాజుపల్లి, గ్రామాల నందు వివిద కారణాలతో మృతి చెందిన 21మంది మృతులను పురస్కరించుకుని ఆదివారం ఆయా మృతుల కుటుంబాలను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ పరామర్శించారు. ఒక్కో మృతుల కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. గత మూడు రోజులుగా మండలంలోని వివిద గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన 98మంది మృతులను పురస్కరించుకుని ఆయా కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి, రాజారామ్‌పేట పిఏసిఎస్‌ల అధ్యక్షులు కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కనమర్లపూడి రాము, కుండా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, పేరాల గాంధీ, కాటూరి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం వద్ద నిలిచిపోయిన వాహనాలు




కామేపల్లి, జూలై 2 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద భారీగా వాహనాలు ఆదివారం నిలిచిపోయాయి. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పువుల్స్ మార్చ్ ముగింపు సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభకు భారీగా వాహనాలు ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిపై వెళ్లడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఆ రహదారిలో ప్రయాణిస్తున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మెన్ కోరం కనకయ్య వాహనం దిగి స్వయంగా ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోడిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబుయాదవ్, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన గర్జనకు భారీగా తరలివెళ్లిన పొంగులేటి అభిమానులు

కామేపల్లి, జూలై 2 (ప్రభాతవార్త): ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మెన్ కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభకు కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల నుండి పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు భారీగా వివిధ వాహనాలలో తరలివెళ్లారు. గ్రామాల్లో పొంగులేటికి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రదర్శనగా తరలివెళ్లారు. పండితాపురం నుంచి ఖమ్మం భారీ ర్యాలీని పండితాపురం వద్ద ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబుయాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. తొలుతవారు కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్‌లను ఎత్తుకుని ర్యాలీ నిర్వహించారు. జై రాహుల్, జై రేవంత్, జైజై పొంగులేటి, జై భట్టి వంటి నినాదాలను ఈ సందర్భంగా పెద్దపెట్టున చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్‌గౌడ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేందర్‌బాబునాయక్, మేకల మల్లిఖార్జున్, మేకల లక్ష్మీనారాయణ, మహేష్‌బాబు, ముత్తిబోయిన రామ్మూర్తి, గుగ్గిళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నకిరేకల్, జూలై 02 (ప్రభాతవార్త): ఈనెల 4,5 తేదీలలో ఇల్లందులో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ రాష్ట్ర కమిటి సభ్యులు అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు గడిచిన నేటికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పివైఎల్ 8వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 4న వివిద కళారూపాలతో వేలాది మంది యువతి, యువకులతో మార్కెట్ యార్డ్ నుండి ప్రదర్శన ప్రారంభమై, కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ, అనంతరం బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామని, 5న వివిద జిల్లాల ప్రతినిధులతో ప్రతినిధుల సభను నిర్వహిస్తామన్నారు.

## నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



హాలియా, (ప్రభాతవార్త), జూలై 2: హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు అలీనగర్‌లో ఎమ్మెల్యే నోముల భగత్ సీడీపీ నిధులు 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే నూతన పైపులైన్ నిర్మాణ పనులను రాష్ట్ర మాజీ ఆగ్రోస్‌చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం కేసిఆర్‌నేతృత్వంలో ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాతజ మార్కెట్ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, చాపల సైదులు, అక్బర్‌ఖాన్, అవుల సైదులు, నాయకుడుల నాదెండ్ల వెంకటేశ్వర్లు, మహబూబ్ అలీ, అన్వర్‌ఖానీ, అంజాద్‌ఖాన్, పిట్టల ప్రీను, యాకూబ్, వజ్జ కొండల్, హబీబ్, మహబూబ్ అలీ, సర్వర్, మట్రి మధు, జావిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ అందించే లక్ష్యంతో పౌండేషన్ పని చేస్తుంది




హాలియా, (ప్రభాతవార్త), జూలై 2: ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ అందిస్తూ వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన చేయించే లక్ష్యంతో పల్‌రెడ్డి పౌండేషన్ పని చేస్తుందని చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పల్‌టెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ భాగస్వామ్యంతో నూతన అభ్యాసకులను నియమించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉచిత బోధన కార్యక్రమం అందించేందుకు గాను అభ్యాసకులను నియమించామని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టర్లు యాదగిరిరెడ్డి, నర్సింహారెడ్డి, కోర్డినేటర్లు రమేష్‌రెడ్డి, శేఖర్, రిజ్వానాబాబా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన దైద

నకిరేకల్, జూలై 02 (ప్రభాతవార్త): నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిరెడ్డి రంగారెడ్డి చేతికి ప్రమాదవశాత్తు ప్యాక్చర్ కావడంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గర్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు కంపసాటి శ్రీనివాస్, యూనుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ ఉన్నారు.

## స్వీపర్‌లకు రూ.27వేలు వేతనం ఇవ్వాలి



నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లకు నెలకు రూ.27వేలు వేతనం ఇవ్వాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరాహరదీక్ష ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరింది. ఈ నిరాహరదీక్ష శిభిరంను మండల సిపిఎం కమిటీ కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ సందర్శించి తమ సంఘీభావంను తెలిపారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఈ నిరాహరదీక్షలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, సంఘం నాయకులు రాంబాబు, బాల్య, చారీ, రాములు, సుఖ్యా తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జనకు తరలి వెళ్ళిన కాంగ్రెస్

నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో జరుగుతున్న తెలంగాణ జన గర్జన బహిరంగసభకు ఆదివారం నేలకొండపల్లి నుంచి కాంగ్రేస్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు భారీ సంఖ్యలో ఆటోలలో ప్రదర్శనగా బయలుదేరి వెళ్ళారు. బాణాసంచాకాల్చుతూ, నినాదాలు చేస్తూ వారు గ్రామ వీధులలో ప్రదర్శనగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వర్గీయులు నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, కొడాలి గోవిందరావు, సీతారావమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు నేడే కొత్త వేజ్‌బోర్డు జీతాల చెల్లింపు

**- దాదాపు 41 వేల మంది కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు ప్రయోజనం**

**- కోలిండియా కన్నా ముందే అమలు జరిపిన సింగరేణి**

**- కొత్త జీతాల అమలుతో ఏడాదికి వెయ్యి కోట్ల అదనపు వ్యయం**

**- సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం**



*కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:*

జాతీయస్థాయిలో ఇటీవలనే కుదిరిన 11వ వేజ్‌బోర్డు వేతనాలను సింగరేణి కార్మికులకు తక్షణమే అమలు జరపాలని సింగరేని యాజమాన్యం నిర్ణయించింది. సంస్థ చైర్మన్ అండ్ డైరెక్టర్ శ్రీధర్ ఆదేశం మేరకు ఫైనాన్స్ అండ్ పర్సనల్ డైరెక్టర్ బలరాం స్వీయ పర్యవేక్షణలో యుద్ద ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేసి జూన్ నెల జీతాలను సోమవారం కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. గత పది వేజ్ బోర్డు జీతాల అమలుతో పోలిస్తే ఇది ఒక సంచలన నిర్ణయంగా పేర్కొనవచ్చు. గతంలో వేజ్‌బోర్డు నిర్ణయాలు జరిగిన తర్వాత జీతాల చెల్లింపునకు నెలల తరబడి సమయం పడుతుండేది. పైగా కోలిండియాలో అమలు జరిపిన తర్వాతనే సింగరేణిలో అమలు జరుపుతుంటేవారు. కానీ ఈసారి దీనికి భిన్నంగా కోలిండియా కన్నా ముందే సింగరరేణి కార్మికులకు కొత్త వేజ్‌బోర్డు జీతాలు అందించడం విశేషం. కొత్తజీతాల అమలు వల్ల సింగరేణి యాజమాన్యం ఏడాదికి సుమారు వెయ్యి కోట్ల రూపాయల అదనపు వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది. అయినప్పటికీ కార్మికుల అభీష్టం మేరకు తక్షణమే కొత్త జీతాలు అమలు మేరకు జీతాల చెల్లింపునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను శరవేగంగా పూర్తిచేస్తామని డైరెక్టర్ (పా) బలరాం తెలిపారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి బొగ్గుగని ఉద్యోగుల వేతనాలు చర్చించి నిర్ణయించే జేబీసీసీఐ 11వ సమావేశాలు ఈ మధ్యనే ముగిశాయి. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఉన్నటువంటి బొగ్గు పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులజాతీయ వేతన ఒప్పందం ద్వారా పెరిగిన బేసిక్ ఇతర అలవెన్సులను ఈ నెల జీతాల నుంచే ఉదోనయగులకు చెల్లించేందుకు యాజమాననయం నిర్ణయించింది. డైరీ రేటెడ్ కేటగిరి 1 యొక్క బేసిక్ ఇంతకు మునుపు ప్రకారం రోజుకు రూ.1011.27గా ఉండగా ఇప్పుడు 11వ వేతన ఒప్పందం ప్రకారం రూ.1502.66 అయింది. అదే మంత్లీ రేటెడ్‌గా ఏ1 గ్రేడ్ బేసిక్ ఇంతకుముందు నెలకు రూ.98,485.79 పొందే వారికి ఇప్పుడు 11వ వేతన ఒప్పందం ప్రకారం రూ.1,46,314.67 అయింది. మారిన కొత్త బేసిక్‌ల ప్రకారం డైలీ రేటెడ్ కేటగిరి 1 ఉద్యోగి స్థూలంగా నెలకు రూ.59,386.57 జీతంగా పొందనున్నారు. అదే విధంగా మంత్లీ రేటెడ్ అండర్ గ్రౌండ్స్ ఏ1 గ్రేడ్‌లోని గరిష్ట బేసిక్ అయిన రూ.1,46,341.67 ఉన్న ఉద్యోగులు స్థూలంగా నెలకు రూ.2,16,618.74 జీతంగా పొందనున్నారు. పెరిగిన జీతాల గణన, చెల్లింపు అమలులో సమన్వయం చేసి సహకరించిన డైరెక్టర్లు బలరాం, డి. సత్యనారాయణరావు, ఎన్వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్రెడ్డి, జీఎం కో ఆరినడనేషన్ సురేష్, ఫైనాన్స్ జీఎంలు వెంకటరమణ, సుబ్బారావు, హనుమంతరావు, కవితానాయుడు, కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌కం టాక్స్ కమీషనర్ జీవన్‌లాల్ లావుడియా, టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రాములునాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సపావత్ బాలకృష్ణ, డీఆర్‌వో శోభన్‌బాబు, బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ, దేవిలాల్, పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అధికారులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో ఆలయ అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి మెమోంటోను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అధికారులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువాలతో ఘనంగా సత్కరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి మెమోంటోను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# విశ్వబ్రాహ్మణులు యూనివర్సల్ బ్రాహ్మణులు

**-నా జాతి రుణం నేను తీర్చుకుంటా ..**

**-విశ్వబ్రాహ్మణ జాతి అభ్యున్నతికి కృషి చేస్తా**

**-విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి**

**-భద్రాచలం వీరబ్రహ్మంగారి దేవాలయ అభివృద్ధికి రూ.13లక్షలు ఇస్తా**

**-తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



విశ్వబ్రాహ్మణులు యూనివర్సల్ బ్రాహ్మణులు అని, విశ్వబ్రాహ్మణ జాతి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని ఇండస్ట్రీరియల్ ఏరియాలో గల లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ సంఘం భద్రాచలం డివిజన్ సదస్సు(మహాసభ)కు మధుసూదనాచారి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని, గోవిందమాంబ న వే ం త శ్రీ వ ం ద్వ రా జ్ పో త ం ల వా రి వీరబ్రహ్మేంద్రస్వామి వార్లను దర్శించుకున్నారు. అదేవిధంగా సభకు విచ్చేసి విశ్వకర్మభగవానుని జెండాను ఆవిష్కరించారు. ఆ సంఘం కన్వీనర్, సీనియర్ రాష్ట్ర నాయకులు రామోజీ రాముడు అధ్యక్షతన జరిగిన సభలో వేదికపై కూర్చున్న వక్తలు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం సాధించుకునే పోరాటంలో విశ్వబ్రాహ్మణ బిడ్డలు 42 మంది అమరులయ్యారని తెలియజేశారు. వారి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల మౌనం పాటించారు. సిరికొండ మధుసూదనాచారి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించి స్వయాన ముఖ్యమంత్రి అధ్యక్షా అంటూ పిలిపించుకుని విశ్వబ్రాహ్మణుల కీర్తిని పెంచారని కొనియాడారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి మధుసూదనాచారి చేస్తున్న కృషి ఎనలేనిదని హైద్రాబాద్‌లోని ఉప్పలభాగ్యల్‌లో విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి 5 ఎకరాలు కేటాయించారని, అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు పథకం ప్రవేశపెట్టిన పెట్టడానికి కారణం కూడా మధుసూదనాచారినే అని పేర్కొన్నారు. భద్రాచలంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధిని వివరించారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ .. భద్రాచలం వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణమండప నిర్మాణానికి రూ.13 లక్షలు ఇస్తానని ప్రకటించారు. ఒక రాష్ట్రంలో ఒక రాష్ట్రానికి చెందిన కులస్తులు మాత్రమే ఉంటారని, ఒక దేశంలో ఆ దేశానికి సంబంధించిన కులస్తులు ఉంటారని, కానీ ప్రపంచం మొత్తంలో విశ్వబ్రాహ్మణులు ఉన్నారని, అందుకే విశ్వబ్రాహ్మణులు యూనివర్సల్ బ్రాహ్మణులుగా పిలువబడతారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది విశ్వబ్రాహ్మణులు అసువులు బాసారని, ఆనాడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిజాం ప్రభుత్వంపై రైతాంగ సాయుధ పోరాటం చేస్తున్నప్పుడు, నిజాం నవాబులు ఆ పోరాటానికి ఆయుధాలు తయారుచేసేది విశ్వబ్రాహ్మణులు అని తెలుసుకుని ఎంతో మంది విశ్వబ్రాహ్మణులను చంపారని తెలియజేశారు. ఇదంతా గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానమే కల్పించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బీసీ పథకం, రైతుబంధు పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నిరంతరం అందుబాటులోనే ఉంటానని, నా జాతికి అభ్యున్నతికి శాయశక్తుల శక్తుల కృషి చేస్తూ నా జాతి రుణం తీర్చుకుంటానని అన్నారు. నేను నా జాతిని ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి పొందను ... అలా అని నా జాతికి చెడ్డపేరు తెచ్చే పని నేనువ్పుడు చేయనని అన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణులందరూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డా.వేములవాడ మదన్‌మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి మాట్లాడుతూ .. రాష్ట్ర స్థాయిలో 1953 నుండి ప్రారంభమైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నేటి వరకు సంఘీయుల అభ్యున్నతి కొరకే నిర్విరామంగా కృషి చేస్తుందని పేర్కొంటూ విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ జాతి సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. సభ ముగింపులో భాగంగా భద్రాచలంలోని పోతులూరి వీరబ్రహ్మంగారి దేవాలయ నిర్మాణానికి రూ.6లక్షలు విరాళం అందించిన మహబూబాబాద్‌కు చెందిన బొల్లోజు రత్నమాచారి,సత్యవతి దంపతులను మధుసూదనాచారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి అనుగోజు నర్సింహాచారి రూ.1,00,116 మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతులమీదుగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సభలో ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా నాయకులు అనసూరి చలపతి, రాష్ట్ర కోశాధికారి రాణిఫణి రవీంద్రాచారి, జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి, భద్రాచలం డివిజన్ సంఘ నాయకులు అనుగోజు నర్సింహాచారి, ఉప్పరాపల్లి శ్రీనివాస్, అ పెందోట సోమేశ్వర్, మారోజు సుదర్శనాచారి, గుంటవల్లి సత్యనారాయణ, రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షులు డా.లాలుకోట తదితరులు పాల్గొన్నారు.